# వాస్తవం

డెయిలీ. కాం

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

సోమవారం
26.01.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(క.ఆర్)







## పద్మ అవార్డులు ప్రకటించిన కేంద్రం



11 మంది తెలుగు వారికి పద్మశ్రీ

కేంద్ర ప్రభుత్వం ఆదివారం నాడు పద్మ అవార్డులను ప్రకటించింది. ఈసారి ఐదుగురికి పద్మ విభూషణ్, 13 మందికి పద్మ భూషణ్, 113 మందికి పద్మశ్రీ అవార్డులు బహుకరించనుంది.న్యూఢిల్లీ, జనవరి 25: కేంద్ర ప్రభుత్వం ఆదివారం నాడు పద్మ అవార్డులను ప్రకటించింది. ఈసారి 5 మందికి పద్మ విభూషణ్, 13 మందికి పద్మ భూషణ్, 113 మందికి పద్మశ్రీ అవార్డులు బహుకరించనుంది. పద్మశ్రీ వచ్చిన వారిలో 11 మంది తెలుగు వారు ఉన్నారు.పద్మశ్రీ వచ్చిన తెలుగు వారు వీరే చంద్రమౌళి గద్దమనుగు (తెలంగాణ)దీపికా రెడ్డి ( తెలంగాణ)గద్దెబాబు రాజేంద్ర ప్రసాద్ (ఆంధ్రప్రదేశ్) గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ (ఆంధ్రప్రదేశ్)గూడూరు వెంకట్ రావు (తెలంగాణ)కృష్ణమూర్తి బాలసుబ్రమణియన్ (తెలంగాణ)కుమారస్వామి తంగరాజ్ (తెలంగాణ)మాగంటి మురళీమోహన్ (ఆంధ్రప్రదేశ్) పాల్కొండ విజయ్ ఆనంద్ రెడ్డి (తెలంగాణ) రామారెడ్డి మామిడి (తెలంగాణ)వెంపటి కుటుంబ శాస్త్రి (ఆంధ్రప్రదేశ్)



# జాగృతి పార్టీలో చేరండి

## మహేశ్ గౌడ్‌కు కవిత ఆఫర్



కాంగ్రెస్ ఓడిపోయే పార్టీ
సృజన్‌రెడ్డికి కాంట్రాక్ట్‌లు ఇప్పించిందే హరీశ్‌రావు
హరీశ్‌రావు బాధ కమీషన్ల కోసమే

2లో

## పద్మ పురస్కారాలకు ఎంపికైన వారికి

# సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు




హైదరాబాద్, జనవరి 25 : పద్మ పురస్కారాలకు ఎంపికైన వారికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందనలు తెలిపారు. పద్మశ్రీ వరించిన 11 మంది తెలుగువారికీ సీఎం శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, ప్రముఖ క్యాన్సర్ వ్యాధి నిపుణులు నోరి దత్తాత్రేయుడుకి పద్మ భూషణ్ వరించడంపై హర్షం వ్యక్తం చేశారు. సైన్స్ అండ్ టెక్నాలజీ రంగం నుంచి గడ్డమణుగు చంద్రమౌళి, కృష్ణమూర్తి బాలసుబ్రహ్మణ్యన్, కుమారస్వామి తంగరాజ్, వైద్య రంగంలో గూడూరు వెంకట్ రావు, పాల్కొండ విజయానంద్ రెడ్డి, పశుసంవర్ధక రంగంలో మామిడి రామారెడ్డి, క?ళా రంగం నుంచి దీపికారెడ్డి, మురళీ మోహన్, రాజేంద్ర ప్రసాద్, గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ లకు పద్మ శ్రీ పురస్కారాలు దక్కడంపై ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. సేవా, కళా, ఇతర రంగాల్లో వారు చూపిన అంకితభావం, సేవలతోనే ప్రతిష్టాత్మక పురస్కారాలకు ఎంపికయ్యారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# సింగరేణి స్కాంలో రేవంత్‌రెడ్డినే లబ్ధిదారుడు: హరీశ్‌రావు

**సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు**
**సింగరేణి స్కాంలో రేవంత్‌రెడ్డినే లబ్ధిదారుడని షాకింగ్ కామెంట్స్**
**స్కాంలు, కాంగ్రెస్ అరాచకాలతో సింగరేణి సంస్థపై భారం**



హైదరాబాద్, జనవరి 25 : సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సింగరేణి స్కాంలో రేవంత్?రెడ్డినే లబ్ధిదారుడని షాకింగ్ కామెంట్స్ చేశారు. స్కాంలు, కాంగ్రెస్ అరాచకాలతో సింగరేణి సంస్థపై భారం పెరిగిందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో స్కీంలు లేవు.. కానీ స్కాంలు పెరిగిపోయాయని ఆరోపణలు చేశారు. జాబ్ క్యాలెండర్‌కాదని.. రేవంత్‌రెడ్డి స్కాంల క్యాలెండర్‌ను తెచ్చారని ఆక్షేపించారు. ఆంధ్రా నేతలతో రేవంత్‌రెడ్డి చేతులు కలిపి.. నదీ జలాల్లో తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం తెలంగాణ భవన్?లో హరీశ్?రావు మీడియాతో మాట్లాడారు.ఆ స్కాంపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలి.కాంగ్రెస్‌లో అత్యుత్తమ హోదా పొందటానికి అందరికంటే ఎక్కువ అర్హత ఉన్న నాయకుడు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కనేనని హరీశ్‌రావు చెప్పుకొచ్చారు. అంతటి అనుభవం ఉన్న భట్టి విక్రమార్క.. రేవంత్‌రెడ్డి కళ్లల్లో ఆనందం కోసం పనిచేయటం బాధాకరమని పేర్కొన్నారు. సింగరేణి స్కాంపై సీబీఐ లేదా సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

2లో

# మున్సిపల్ ఎన్నికలు

## పరిశీలకులకు ట్రైనింగ్



తెలంగాణ : మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు రాజుజ కసరత్తు చేస్తోంది. ఎన్నికలను పాదర్శకంగా నిర్వహించడానికి నిబద్ధతతో పనిచేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణికుముదిని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో సాధారణ పరిశీలకులు,వ్యయ పరిశీలకులు నిర్వర్తించాల్సిన విధుల గురించి శనివారం రాజుజ ఆఫీసులో వారికి శిక్షణ కార్యక్రమాలను నిర్వహించారు.

# జాగృతి పార్టీలో చేరండి-మహేశ్ గౌడ్‌కు కవిత ఆఫర్

హైదరాబాద్, జనవరి 25 : టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌కు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక సూచన చేశారు. మహేశ్ కుమార్ గౌడ్?ను జాగృతి పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. జాగృతిలో చేరితే ఆయనకు మంచి పోస్ట్ ఇస్తానంటూ ఆఫర్ చేశారు. ఆదివారం నాడు హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో మీడియాతో కవిత మాట్లాడారు.తనను కాంగ్రెస్‌లో చేర్చుకోమని టీపీసీసీ అధ్యక్షుడు అంటున్నారని కవిత అన్నారు. అసలు తానెందుకు కాంగ్రెస్‌లో చేరతాను.. అంటూ ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయే పార్టీ అని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో జాగృతి గెలువబోతుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. తనను బద్నాం చేసే పనిలో మహేశ్ గౌడ్ ఉన్నారని ఆరోపించారు. తాను కాంగ్రెస్?లో చేరతానని మహేశ్ కుమార్ గౌడ్?కు కల వచ్చిందా..? అని ఎద్దేవా చేశారు. ఆయన మానసిక పరిస్థితి చెక్ చేసుకోవాలని హితవు పలికారు. బలమైన రాజకీయ పార్టీగా జాగృతిని మార్చే ప్రయత్నం చేస్తున్నానని కవిత పేర్కొన్నారు.మాజీ మంత్రి హరీశ్‌రావు టార్గెట్‌గా కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. 'సృజన్ రెడ్డికి కాంట్రాక్టులు ఇప్పించింది హరీశ్‌రావే. సృజన్‌రెడ్డి పెద్ద తిమింగలంగా మారటానికి ఆయనే కారణం. సృజన్?రెడ్డి.. రేవంత్?రెడ్డి బావమరిది అని హరీశ్‌రావుకు అప్పుడు తెలియదా... ఆయన తవ్విన గుంతలో మాజీ మంత్రి కేటీఆర్ పడటం బాధాకరం. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు లేఖ రాయనని హరీశ్?రావు అనటం దళిత ఉప ముఖ్యమంత్రిని అవమానించటమే. కేంద్రమంత్రి కిషన్?రెడ్డికి మాత్రమే లేఖ రాస్తానని హరీశ్?రావు అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అడగకుండా రాష్ట్రానికి సీబీఐ ఎలా వస్తుంది..?. సీనియర్ అయిన హరీశ్?రావుకు ఈవిషయం తెలియదా. 2014 నుంచి జరిగిన సింగరేణి టెండర్లపై విచారణ జరపాలని? ఆయన అంటున్నారు. అంటే కేసీఆర్ పాలనపైనా హరీశ్‌రావు విచారణ కోరుతున్నట్లే కదా..' అని కవిత ప్రశ్నల వర్షం కురిపించారు.'హరీశ్‌రావు లేఖ రాయగానే కిషన్?రెడ్డి మీటింగ్ పెడుతున్నారు. హరీశ్?రావు బాధ అంతా ఆయన కమీషన్ల కోసమే. ఆయనకు చెందిన కంపెనీకి సింగరేణి టెండర్ ఎలా వచ్చింది. ఆంధ్రప్రదేశ్?లో ఉన్న బొగ్గు గనులను తెలంగాణకు కేటాయించటానికి కిషన్?రెడ్డి చొరవ తీసుకోవాలి. బీఆర్ఎస్ కాంట్రాక్టర్ల పక్షాన మాట్లాడటం బాధాకరం. జీతాలు ఇవ్వటానికి కూడా సింగరేణి వద్ద నిధులు లేవు. జాగృతి రెండేళ్లుగా సింగరేణి టెండర్?లపై మాట్లాడుతుంటే భట్టి విక్రమార్క కనీసం? స్పందించలేదు. సింగరేణికి చెందిన 25టెండర్లలో ఎక్కువ బీఆర్ఎస్ నేతలకు చెందిన కంపెనీలకే దక్కాయి. ఓబీ వర్క్స్‌కు సైట్ విజిట్ సర్టిఫికెట్ విధానం తీసుకురావడం కాంగ్రెస్ చేసిన పెద్ద తప్పు. సింగరేణి కార్మికుల కోసం జాగృతి పోరాటం చేస్తుంది' అని కవిత స్పష్టం చేశారు.



# సింగరేణి స్కాంలో రేవంత్‌రెడ్డినే లబ్ధిదారుడు: హరీశ్‌రావు



హైదరాబాద్, జనవరి 25 : సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సింగరేణి స్కాంలో రేవంత్?రెడ్డినే లబ్ధిదారుడని షాకింగ్ కామెంట్స్ చేశారు. స్కాంలు, కాంగ్రెస్ అరాచకాలతో సింగరేణి సంస్థపై భారం పెరిగిందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో స్కీంలు లేవు.. కానీ స్కాంలు పెరిగిపోయాయని ఆరోపణలు చేశారు. జాబ్ క్యాలెండర్‌కాదని.. రేవంత్‌రెడ్డి స్కాంల క్యాలెండర్‌ను తెచ్చారని ఆక్షేపించారు. ఆంధ్రా నేతలతో రేవంత్‌రెడ్డి చేతులు కలిపి.. నదీ జలాల్లో తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం తెలంగాణ భవన్?లో హరీశ్?రావు మీడియాతో మాట్లాడారు.ఆ స్కాంపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలి. కాంగ్రెస్‌లో అత్యుత్తమ హోదా పొందటానికి అందరికంటే ఎక్కువ అర్హత ఉన్న నాయకుడు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కనేనని హరీశ్‌రావు చెప్పుకొచ్చారు. అంతటి అనుభవం ఉన్న భట్టి విక్రమార్క.. రేవంత్‌రెడ్డి కళ్లల్లో ఆనందం కోసం పనిచేయటం బాధాకరమని పేర్కొన్నారు. సింగరేణి స్కాంపై సీబీఐ లేదా సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. భట్టి లబ్దిదారుడా లేదా అనేది విచారణలో తేలుతుందని తెలిపారు. అవినీతి ఆరోపణలు వచ్చినప్పుడు గతంలో మంత్రులు రాజీనామా చేసేవారని ప్రస్తావించారు. సింగరేణి ఓబీ వర్క్స్‌కు సైట్ విజిట్ సర్టిఫికెట్ విధానం తెచ్చిందే కాంగ్రెస్? అని గుర్తుచేశారు. తనకు లేఖ రాస్తే.. ముఖ్యమంత్రితో మాట్లాడుతానని భట్టి అనటం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. రేపో, మాపో తమకు మరో ప్రేమ లేఖ(సిట్ నోటీసు) వస్తుందని సెటైర్లు గుప్పించారు. టెండర్లను రద్దు చేయాలి మే 2025లో కాంగ్రెస్ ప్రభుత్వం ఓబీ వర్క్స్ కోసం సైట్ విజిట్ సర్టిఫికెట్ విధానం తీసుకొచ్చిందని హరీశ్?రావు ప్రస్తావించారు. ఓబీ వర్క్స్‌లో మొదటి లబ్దిదారుడు ముఖ్యమంత్రి బావమరిది సృజన్ రెడ్డేనని ఆరోపణలు చేశారు. నైనీ బ్లాక్ టెండర్లు కాదని.. సైట్ విజిట్ సర్టిఫికెట్ మీద జరిగిన అన్ని టెండర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 2025 మే నుంచి ఎంతమందికి సైట్ విజిట్ సర్టిఫికెట్ ఇచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రిని బొగ్గు స్కాం నుంచి బయట పడేయటానికి ప్రయత్నం చేసి భట్టివిక్రమార్క విఫలమయ్యారని విమర్శించారు. భట్టి మాటల గారడితో మసిపూడి మారేడుకాయ చేసే ప్రయత్నం చేశారని ఎద్దేవా చేశారు. సింగరేణి స్కాంలో లబ్దిదారులు ఎవరు.. నష్టం ఎంత. ఎవరు బాధ్యులో.. భట్టివిక్రమార్క సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

భట్టి రక్షిస్తున్నారు..

సీఎం రేవంత్‌రెడ్డి బావమరిది బాగోతం బయటపడకుండా.. భట్టి రక్షిస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. కాంగ్రెస్ నేతల స్వార్థం కోసం వారికి అనుకూలంగా సింగరేణి విధానాలను మార్చారని ఆక్షేపించారు. 2018లోనే సైట్ విజిట్ సర్టిఫికెట్ ఉందని భట్టి తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. భారతదేశంలో ఓబీ వర్క్స్ సైట్ విజిట్ సర్టిఫికెట్ విధానమే లేదని స్పష్టం చేశారు. 2018 నుంచి 2024 వరకు అనేక ఓబీ వర్క్స్?కు టెండర్లు జరిగాయని... వాటికి సైట్ విజిట్ సర్టిఫికెట్ విధానం లేదని ప్రస్తావించారు. సైట్ విజిట్ సర్టిఫికెట్ కోసం కాంట్రాక్టర్లతో ఏర్పాటు చేసిన మీటింగ్ మినిట్స్ ఆఫ్ ద బుక్?ను బయట పెట్టాలని కోరారు. మైనింగ్‌లో అనుభవం ఉన్న కాంట్రాక్టర్‌లను పక్కన పెట్టాలని సూచించారు. కాంగ్రెస్ అధికారికంలోకి వచ్చాక సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి తగ్గిందని హరీశ్‌రావు ఆరోపించారు.



మాజీ మావోయిస్టు పుల్లూరి ప్రసాద్ రావు (చంద్రన్న)

## స్వగ్రామంలో గ్రామస్తులు ఘన సన్మానం



**వాస్తవం, పెద్దపల్లి ఆర్ సీ;**
ఈమధ్యలో పోలీసులకు లొంగిపోయిన మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటి సభ్యుడు పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ చంద్రన్న,పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం వడ్కాపూర్?లో ఆదివారం సర్పంచ్ పుల్లూరి ప్రశాంతి వేణుగోపాలరావు, గ్రామస్తులతో కలిసి ఆత్మీయంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ రావు మాట్లాడుతూ పీడిత ప్రజల కోసం గత 45 ఏళ్లుగా అడవి బాట పట్టి పీపుల్స్ వార్ లో పనిచేసి ఇటీవల జనజీవన స్రవంతిలోకి రావడం జరిగిందని,తన సొంతింటికి వెళ్లినందుకు ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం తాను చదువుకున్న బడిలో అప్పటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు.చిన్ననాటి మిత్రులు, బంధువులను కలిశారు. గ్రామస్తులను ఆత్మీయంగా పలకరిస్తూ మంచి చెడులు తెల్లుకున్నారు.ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు, గ్రామస్తులు, నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఇంచార్జి కలెక్టర్‌కు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు




**జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా**
**రాష్ట్ర గవర్నర్ నుంచి స్వీకరణ**
**పలువురి శుభాకాంక్షలు**

**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**
ఓటర్ల నమోదు, ఓటరు అవగాహన కార్యక్రమాలు, పారదర్శకమైన ఎన్నికల నిర్వహణలో విశేష కృషి చేసినందుకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు అందజేశారు. గరిమ అగ్రవాల్ గతంలో సిద్దిపేట జిల్లా దుబ్బాక శాసనసభ నియోజకవర్గానికి ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ గా పనిచేసిన సమయంలో ఓటర్ల నమోదు, ఓటరు అవగాహన కార్యక్రమాలు, పారదర్శకమైన ఎన్నికల నిర్వహణలో విశేష కృషి చేసినందుకు ఈ అవార్డుకు ఎంపికయ్యారు.16వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా మై ఇండియా.. మై ఓట్ అనే థీమ్ తో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో ఆదివారం వేడుకలు నిర్వహించి, ఉత్తమ సేవలు అందించిన జిల్లా కలెక్టర్లు, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ లకు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఈఓ సుదర్శన్ రెడ్డి నుంచి జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు అందుకున్నారు. ఉత్తమ సేవలు అందించి అవార్డు పొందిన జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు జిల్లా అధికారులు, అధికారి యంత్రాంగం శుభాకాంక్షలు తెలియజేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానం సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆహ్వానించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ప్రకటించారు. ముఖ్య అతిధులు పాల్గొని ప్రసంగించనున్నట్లు తెలిపారు.

# ఆ ఇద్దరూ..! ఇద్దరే...!!

## ఏళ్ళు గడుస్తున్నా అక్కడే పదోన్నతులు డోంట్ కేర్ ఎంజీఎంలో సర్వత్రా చర్చ

**వరంగల్ ప్రతినిధి : వాస్తవం**
ఆ ఇద్దరూ ఇద్దరే..ఇద్దరిలో ఎవరినీ కదిలించరు.. ఆ ధైర్యం కూడా చేయరు. ఎందుకంటే వాళ్ళు సామాన్య ఉద్యోగులు కాదు. మోనార్కులు...దశాబ్దాలు గడిచినా ఉన్న చోటే ఉంటారు..గట్టిగా మందలిస్తే ఏవేవో సాకులు చెబుతారు..వాళ్లకు 'అండ' దండలు పుష్కలం. అధికారులు వస్తారు బదిలీపై వెళ్తారు. కొత్తోళ్ళు వస్తారు. కానీ వీళ్ళు కదలరు.. కుర్చీలు వదలరు.. వివరాల్లోకి వెళితే...ఆయనను ఎవ్వరూ ఏమనుకుంటున్నా అక్కడి నుంచి కదలడు..అలా అని ఆ సీటూ వదలడు.. ఇక పదోన్న తుల విషయానికి వస్తే ప్చ్..,' అంటాడు. కానీ పరిపాలనా విభాగంలో చక్రం తిప్పడంలో ఘనాపాటి అని పలువురు ఉద్యోగులు విమర్శించారు. అంతేకాదు కొందరికి ఆయన పేరు వింటేనే వణికిపోయే పరిస్థితి ఏర్పడింది. మాట్లాడితే మాత్రం నోటి నుంచి 'సత్య' పలుకులే వస్తాయని కొందరు వ్యంగంగా వ్యాఖ్యా నించడం విశేషం. ఇంతకీ ఆయన జూనియర్ అసిస్టెంట్. వేయి పడకల వరంగల్ మహాత్మా గాంధీ ఆస్పత్రిలో ముచ్చటగా మూడు దశాబ్దాలుగా ఉన్నచోటే ఉద్యోగం వెలగ బెడుతున్న ఆ ఉద్యోగిని కదిలించే ధైర్యం ఇంతవరకు ఎవరూ చేయలేకపోయారనే ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. ఆస్పత్రి ఉన్నతా ధికారులు, జిల్లా ఉన్నతా ధికారులు వస్తున్నారు. బదిలీపై వెళ్తున్నారు కొత్త వాళ్ళు వస్తున్నారు కానీ జూనియర్ అసిస్టెంట్ మాత్రం ఉన్న చోటే ఉంటున్నారు ఇదెట్లా సాధ్యపడుతోంది..? అని పలువురు సందేహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఆస్పత్రిలో చోటుచేసుకున్న పలు సంఘటనలపై కూడా ఆయన పాత్ర ఉండి ఉంటుందనే ప్రచారం జరుగుతోంది. ముప్పై సంవత్సరాలుగా ఉద్యోగిగా దర్పం వెలగబె డుతున్న ఆయనపై పలు ఆరోపణలు ఉన్నట్లు ఉద్యోగ వర్గాల సమాచారం. ఇటీవల వరుసగా ఆస్పత్రిలో కోట్ల రూపాయల కుంభకోణం సంఘటనలు పెద్ద ఎత్తున దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఆయా సంఘటన లలో ఉద్యోగుల పాత్ర ఉన్నట్లు విజిలెన్స్ అధికారుల తనిఖీల్లో బయట పడటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. నేటికీ ఉద్యోగ వర్గాలలో చర్చ సాగుతోంది. కొందరు ఉద్యోగులు ఏళ్లుగా పనిచేస్తూ పదోన్నతులు సైతం తిరస్కరించడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఈ నేపథ్యంలో కొందరు ఉద్యోగులు ఉద్యోగం ఉన్నా లేకున్నా ఒకటే అన్న ఓ నిర్ణయానికి వచ్చినట్లు కూడా తెలుస్తోంది. విజిలెన్స్ అధికారుల బృందాలు ఆకస్మిక తనిఖీలు చేపడితే మరిన్ని విస్తూ పోయే నిజాలు బయటికొస్తాయని ఆస్పత్రి వర్గాల సమాచారం. ఇదిలావుంటేఏదైనా హోదా ఉండాలంటే అందుకు సంబంధించిన అర్హత ఉండాలి. అయితే ఏ హోదా లేకున్నా ఆ ఉద్యోగి పెత్తనం చెలాయిస్తున్నాడు. అధికారుల ఉదాసీనత కొందరు ఉద్యోగులకు కలిసొస్తోంది. సీసీ (క్యాంపు క్లర్క్) ననే అహంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ఆయన తీరు అనేక విమర్శలకు తావిస్తోంది. అడిగేవారు లేకపోవడంతో ఆయనదే సాగుతోంది. కొన్నేళ్లుగా ఒకేచోట విధులు నిర్వహిస్తూ దర్పం వెలగబెట్టుతున్నట్లు అయన మీద అనేక ఆరోపణలున్నాయి. పలుమార్లు బదిలీ అవుతున్నా యూనియన్ నాయకుడనే సాకుతో బదిలీని పక్కనబెట్టి తన స్థానన్ని కాపాడుకుంటూ వస్తున్నట్లు ఆయనపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సీనియర్ అసిస్టెంట్ గా నర్సింగ్ హాస్టల్ లో విధులు నిర్వహించాల్సి ఉండగా అదేమీ పట్టించుకోకుండా నేనిక్కడే పనిచేస్తా నేను సీసీని అనే ధోరణితో ఎంజీఎం ఆస్పత్రి సూపరింటెండెంట్ ప్రత్యేక కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. సూపరింటెండెంట్ స్థాయి లేదా ప్రముఖుల వద్ద సీసీ గా పనిచేసే వారికి అందుకు సంబంధించిన అర్హతలు తప్పనిసరిగా ఉండాలి. ప్రధానంగా డిగ్రీ, స్టెనో గ్రఫీ తోపాటు టైప్ రైటింగ్ వచ్చి ఉండాలి.కానీ సీసీ గా విధులు నిర్వహిస్తున్న ఆ ఉద్యోగికి ఆ అర్హతలు లేవని, అయినా సీసీగా కొంసాగుతున్నారని పలువురు ఉద్యోగులు అభ్యంతరం వ్యక్తం చేశారు. పేరుకు సీసీ అయినా ఉన్నతాధికారి వలే ఆదేశాలు జారీచేయడం, హెచ్చరికలు చేయడం ఆయనకు పరిపాటిగా మారిందని బాధిత ఉద్యోగులు ఆరోపించారు. ఉన్నతాధికారికంటే తను చెప్పిందే వేదంగా పాటించాలని పరోక్షంగా హెచ్చరిస్తుంటారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. సూపరింటెండెంట్ స్థాయి అధికారి కూడా ఏం మాట్లాడలేని పరిస్థితి నెలకొంటుందని గుసగుసలు వినిపిస్తున్నాయి

# నా భారత దేశం - నా ఓటు అనే థీమ్ తో ఓటర్ దినోత్సవం




**ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధం**
**పెద్దపల్లి ఆర్డిఓ బి.గంగయ్య**
**ప్రతి ఓటరు తన ఓటింగ్ హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలి**

**వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి**
ఆదివారం పెద్దపల్లి ఆర్డిఓ బి.గంగయ్య సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు.ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటూ నిజాయితీగా నాయకులను ఎన్నుకుం టామని ప్రతిజ్ఞ చేయించారు.పెద్దపల్లి ఆర్డిఓ బి.గంగయ్య మాట్లాడుతూ,ఓటు ప్రాముఖ్యతను మరింత బలోపేతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా 2011 సంవత్సరం నుంచి జాతీయ ఓటర్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని,మన దేశంలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరుగుతాయని,ఎన్నికల సమయంలో ఎలక్షన్ కమిషన్ పరిధిలో ఉద్యోగులు విధులు నిర్వహిస్తారని,ఎవరు భయపడకుండా ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు.2026వ సంవత్సరం నా భారత దేశం - నా ఓటు అనే? థీమ్ తో ఓటరు దినోత్సవం జరుగుతుందని,మనమంతా ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని,మన సమస్యలను పరిష్కరించే నాయకు లను ఎన్నుకోవాలని తెలిపారు.మన దేశంలో కులం,మతం,ప్రాంతం, వర్గం,భాష,పేదరికం,ధనికులు అనే అంతరం లేకుండా అందరికీ సమానంగా ఓటు హక్కును కల్పించడం జరిగిందని అన్నారు. భారత దేశ భవిష్యత్తు ఖచ్చితంగా ఓటరు చేతిలో ఉంటుం దని, ఎన్నికల సమయంలో సక్రమంగా ఓటు హక్కు వినియోగించు కోవాలని ఆర్డిఓ పిలుపునిచ్చారు. అనంతరం పెద్దపల్లి ఆర్డిఓ జిల్లాలో నూతనంగా ఓటు హక్కు పొందిన యువత ను ఓటరుగా నమోదు చేసుకున్నందుకు వారిని అభినందించి ఓటర్ కార్డులు అందజేశారు.సీనియర్ ఓటర్లను ఆర్డిఓ సన్మానిం చారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ ప్రకాష్, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన ఆది శ్రీనివాస్



మూడవ బ్రిడ్జి పనులను పరిశీలించిన ఆది శ్రీనివాస్

వాస్తవం: వేములవాడ

వేములవాడ పట్టణంలోని ఆర్టీసీ బస్ డిపో పక్కన నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అధికారులతో కలిసి ఆదివారం పరిశీలించారు.నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని విప్ సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, లబ్దిదారులు పాల్గొన్నారు. శరవేగంగా వేములవాడ తిప్పాపూర్ మూడవ బ్రిడ్జి పనులు పనులను స్వయంగా పరిశీలించిన ఆది శ్రీనివాస్ వేములవాడ పట్టణ అభివృద్ధిలో కీలకమైన తిప్పాపూర్ మూడవ బ్రిడ్జి నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఎన్నో సంవత్సరాలుగా రాజన్న భక్తులు, వేములవాడ పట్టణ ప్రజలు ఎదురుచూస్తున్న ఈ బ్రిడ్జి నిర్మాణం ఇప్పుడు సాకారం అవుతుండటంతో స్థానికుల్లో హర్షం వ్యక్తమవుతోంది.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బ్రిడ్జి పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, ఆదివారం ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులతో కలిసి నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించారు. పనుల పురోగతిని అడిగి తెలుసుకుని, నాణ్యతలో ఎలాంటి రాజీ పడకుండా, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.ఈ బ్రిడ్జి పూర్తయితే వేములవాడ పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గడంతో పాటు, రాజన్న ఆలయానికి వచ్చే భక్తులకు రాకపోకలు మరింత సులభంగా మారనున్నాయి. అలాగే తిప్పాపూర్, పరిసర ప్రాంతాల ప్రజలకు ఈ బ్రిడ్జి ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది.వేములవాడ అభివృద్ధి పట్ల రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చుతామనిఆది శ్రీనివాస్ తెలిపారు.

# అవినీతికి అడ్డుకట్ట పడుతుందనే విబిజి రాంజీ చట్టంపై కాంగ్రెస్ అక్కసు

బీజేపీ కిసాన్ మొర్చా రాష్ట్ర అధ్యక్షులు బసవపురం లక్ష్మీనర్సయ్య

వాస్తవం: సిరిసిల్ల



నూతన వి బి జి రాంజీ చట్టంతో కాంగ్రెస్ పాలకుల కమీషన్ల దందాకు కేంద్రం చెక్ పెట్టిందని, అందుకే విబిజి రాంజీ చట్టంపై ఆ పార్టీ నేతలు విషం గక్కుతున్నారని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బసవపురం లక్ష్మీనర్సయ్య నిప్పులు చెరిగారు. సిరిసిల్లలో బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో ఆదివారం నూతన చట్టం పైనిర్వహించిన కార్యశాల కు ముఖ్య అతిథిగా హాజరైన బసవపురం లక్ష్మీ నర్సయ్య కాంగ్రెస్ వైఖరిని ఎండగట్టారు.డిజిటల్ హాజరు, జియో ట్యాగింగ్?తో కూలీల సొమ్ము నేరుగా వారి ఖాతాల్లోకే చేరుతోందని మధ్యలో నొక్కేయడానికి వీల్లేకపోవడంతోనే కాంగ్రెస్ ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ దివాలాకోరు రాజకీయాలు చేస్తోందని, పనిదినాలను 125 రోజులకు పెంచడమే కాకుండా, పని కల్పించలేకపోతే నష్టపరిహారం చెల్లించాలనే నిబంధన కూలీలకు వరప్రదయనిగా ఉన్నదని పేర్కొన్నారు.80 శాతం అదనపు బడ్జెట్?తో గ్రామాల రూపురేఖలు మార్చేందుకు మోదీ ప్రభుత్వం కంకణం కట్టుకున్నదని, గ్రామాల్లో గిడ్డంగులు, రోడ్లు, ఆసుపత్రుల నిర్మాణంతో గ్రామాలు వికసించడం కాంగ్రెస్?కు ఇష్టం లేదా? అని ప్రశ్నించారు.రఫేల్ నుంచి రామమందిరం వరకు.. దేశానికి ఏ మంచి జరిగినా అడ్డుకోవడమే అజెండాగా పెట్టుకున్న ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, నేడు ప్రజల దృష్టిలో యాంటీ నేషనల్ కాంగ్రెస్ గా ముద్ర పడిందని ధ్వజమెత్తారు.వ్యవసాయ పని దినాల్లో 60 రోజుల పాటు పనులకు విరామం కల్పించడం తో అటు కూలీలకు అదనంగా వ్యవసాయ పనులు చేసుకునే అవకాశం కలగడం తో పాటు రైతులకు కూలీల లభ్యత పెరుగుతుందని వివరించారు.పని ప్రదేశాల్లోనే విబిజి రాంజీ చట్టం గొప్పతనాన్ని కూలీలకు వివరించి, కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని, మండల జిల్లా కేంద్రాల్లో వివిధ వర్గాల ప్రజలతో సభలు సమావేశాలు నిర్వహించాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగంపల్లి శంకర్, మట్ట వెంకటేశ్వర రెడ్డి,బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడి పల్లి గోపాల్ రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి, అన్నాడి జలపతి రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు, కిసాన్ మోర్చా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ బరిలో ఎండి ఉస్మాన్

గతంలో కొందరు నాయకులకు మద్దతిచ్చినా ప్రయోజనం శూన్యం

వార్డు ప్రజల అభివృద్దే తన లక్ష్యంగా పోటీకి సిద్ధం

వాస్తవం : తిరుమలగిరి.



తిరుమలగిరి మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్?గా ఏడవ వార్డు నుండి పోటీకి సిద్ధమవుతున్న ఎండి ఉస్మాన్ ప్రజల్లో బలమైన లీడర్ గా మంచి గుర్తింపు, వార్డు ప్రజల సమస్యలు పరిష్కారం కొరకు తాను ఏడవ వార్డు నుండి మున్సిపల్ కౌన్సిలర్ గా పోటీ చేయటకు సిద్ధమని తెలిపారు. పార్టీ టికెట్ ఇస్తే ప్రజల మద్దతుతో ఖచ్చితంగా గెలుస్తానని ధీమా వ్యక్తం చేసారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. పాలకుడిగా కాదు సేవకుడిగా పనిచేస్తానని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా అనగా మున్సిపాలిటీ కాకముందుకు ఈ వార్డు నుండి ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు వార్డు మెంబర్లుగా పోటీచేయగా వారి గెలుపు కొరకు కృషి చేస్తే వాళ్ళు చేసిందేమి లేదని తెలిపారు. వాళ్ల ఈ వార్డుకు ఏమి చేయక పోవడం తో విసుగు చెంది వాళ్లకు వీళ్లకు మద్దతునిచ్చి బంగపడటం తప్ప ఒరిగేదేమిలేదని గ్రహించి ఈసారి స్వయంగా ఈవార్డు ప్రజల తరపున ఎన్నికల్లో పోటీ చేసి వార్డు సమస్యల పరిష్కారం కొరకు ప్రయత్నం చేస్తానని తెలిపారు. త్వరలో జరగనున్న తిరుమలగిరి మున్సిపల్ ఎన్నికల్లో ఏడవ వార్డు నుంచి కౌన్సిలర్?గా పోటీ చేసేందుకు ఆయన సన్నాహాలు ముమ్మరం చేశారు. దీంతో ఆయనకు గెలుపు అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. అయితే ఎన్నో సంవత్సరాలుగా సేవ చేసిన కాంగ్రెస్ పార్టీ ఈసారైనా టికెట్ కేటాయిస్తుందా? లేక డబ్బు ప్రభావంతో ఇతర బడా నాయకులకు అవకాశం ఇస్తుందా? అన్నది రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీస్తోంది.

# రైతులు సేంద్రియ ఎరువులను వాడాలి



వ్యవసాయ అధికారి అశోక్ కుమార్

వాస్తవం: చందుర్తి

రైతులు రసాయన ఎరువులు కాకుండా సేంద్రియ ఎరువుల వాడకాన్ని అలవాటు చేసుకుంటే తప్ప వ్యవసాయంలో పురోగతి సాధించలేరని వ్యవసాయాధికారి అశోక్ కుమార్ సూచించారు. చందుర్తి మండల కేంద్రంలో మండల రైతు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రైతులకు సేంద్రియ ఎరువుల వాడకం పై అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ.... వ్యవసాయంలో పురుగు, ఎరువు మందుల వాడకం వల్ల విపరీతమైన పెట్టుబడి పెట్టాల్సి వస్తోందని అన్నారు. ఎండాకలం నుంచే ఎరువుల తయారీ సిద్ధం కావాలన్నారు. వానాకాలానికి పనికి వచ్చేలా ప్రణాళిక చేయాలన్నారు. అధిక దిగుబడుల కోసం చేస్తున్న ఇలాంటి ప్రయత్నాలు భూమి సత్తువను దెబ్బతీస్తోందన్నారు. సాగులో రైతులు పంటలు పండించేందుకు సేంద్రియ ఎరువుల వినియోగంతోనే భూమికి మేలు జరుగుతుందని రైతులకు సూచించారు. వరి, పత్తి, మిరప,కంది తదితర పంటల సాగులో రైతులు మోతాదుకు మించి ఎరువులు, క్రిమిసంహారక మందులు వినియోగించడం వలన భూమి సారం కోల్పోతోందన్నారు. రసాయన మందుల వినియోగంతో పండించిన ఆహార పదార్థాలు తినడం వల్ల మనుషులపై ప్రభావం చూపుతున్నాయని, భూమిని సారవంతంగా ఉంచేందుకు సేంద్రియ ఎరువులు వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మండల రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు చిలుక పెంటయ్య, విశ్వ టేక్ మేనేజర్ కృష్ణ, సర్పంచ్ లు పులి సత్యం గౌడ్, పోతరాజు భారతి-నాగేష్, ఉపసర్పంచ్ బత్తుల క్రాంతి, బాసోజి వేణు, నాయకులు వెల్పుల దేవస్వామి, తదితరులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి



తొర్రూరు ఆర్డీవో గణేష్

వాస్తవం మరిపెడ

18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఎలాంటి ఒత్తిడికి ప్రభావితం కాకుండా ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని తొర్రూరు ఆర్డీవో గణేష్ అన్నారు. ఆదివారం మరిపెడ తహసిల్దార్ కార్యాలయంలో జాతీయ 16వ ఓటర్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు ఓటు హక్కును దాని యొక్క ప్రాధాన్యత పై ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాముఖ్యత కలిగిన చిత్రాలను ప్రదర్శించిన వారికి బహుమతులను వారి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశం ప్రజాస్వామ్య దేశమని, సాంప్రదాయాలను స్వేచ్ఛాయితను కాపాడుతుందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించిన దేశంగా ఉందన్నారు. ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేయాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మరిపెడ తహసిల్దార్ కొండపల్లి కృష్ణవేణి, మండల గిర్దవారి ఎస్ శరత్ చంద్ర, సీనియర్ అసిస్టెంట్ రజిని, కార్యదర్శి సిబ్బంది, బి ఎల్ వో లు, తదితరులు పాల్గొన్నారు.

-సీనియర్ సిటిజన్స్ కు ఘన సన్మానం..

గత 60 ఏళ్ల నుంచి ఓటు హక్కును వినియోగించుకుంటున్న స్వాతంత్ర సమరయోధురాలు అనంతగిరి వెంకటమ్మ, గుమ్మడి నారాయణలను తొర్రూరు ఆర్డీవో గణేష్, తాసిల్దార్ కృష్ణవేణి ఘనంగా సన్మానించారు. వారికి మెమొంటోను అందించి సత్కరించారు.

# 13 వార్డ్ నుండి ఆశీర్వదించండి సేవ చేస్తా



**మాజీ కౌన్సిలర్ శివశంకర్**
**వాస్తవం న్యూస్ అందోల్**

ఆరు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తున్న కుటుంబం నుండి వచ్చిన మాజీ కౌన్సిలర్ డాకురి శివశంకర్ ఈసారి 13వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ పై పోటీ చేయడానికి ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా శివ శంకర్ మాట్లాడుతూ మా తాతగారు సర్పంచ్ గా ఎక్స్ డి సి సి గా సేవలందించారని, అదే తరహాలో మా నాన్నగారు డాకురి జోగినాథ్ జోగిపేట సర్పంచిగా సేవలందించారని నేను జోగిపేట ఒకటో వార్డు నుండి కాంగ్రెస్ తరపున పోటీ చేసి కౌన్సిలర్ గా గెలిచి సేవలందించామని ప్రస్తుతం రిజర్వేషన్ల వలన నేను పుట్టిన 13వ వార్డులో నుండి పోటీ చేస్తున్నారని మా కుటుంబ సభ్యుల ప్రకారం సేవ చేయడానికి ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటానని మీరు ఆశీర్వదించి నన్ను గెలిపించాలని శివశంకర్ వాడు ప్రజలకు కోరారు.

# త్రీ,ఏ.పి.ఏ ఏరియాల ఉత్తమ ఉద్యోగులు వీరే

**వాస్తవం:రామగిరి**

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం-3,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేయడం జరిగిందని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ఒక ప్రకటన ద్వారా తెలిపారు.రామగుండం-3 ఏరియా నుండి ఉత్తమ అధికారిగా ఓ.సి-1 లో ప్రాజెక్ట్ ఇంజినీర్ గా విధులు నిర్వహిస్తున్న ఎ.ఉదయ భాస్కర్, (డిజియం, ఇఎం),ఉత్తమ సింగరేణియన్ గా ఓ.సి -1 లో హెడ్ ఓవర్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న యం.సాంబయ్య,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా నుండి ఉత్తమ అధికారిగా డిప్యూటీ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న పెండ్యాల వేణు, ఉత్తమ సింగరేణియన్ గా ఎస్.డి.ఎల్. ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న బి.ఓదెలు, ఎంపికయ్యారని తెలిపారు.వీరిని కొత్తగూడెంలోని ప్రకాశం మైదానంలో జరిగే ప్రధాన వేడుకల్లో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ చేతుల మీదుగా సన్మానిస్తారని తెలిపారు.అదే విధంగా రామగుండం -3 ఏరియా నుండి ఉత్తమ ఉద్యోగులుగా ఓ.సి-1 లో హెడ్ ఓవర్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న మామిడి సాంబయ్య, ఇ.పి.హెల్పర్,గ్రీజర్ గా విధులు




నిర్వహిస్తున్న నాయిని రవి,సి.హెచ్.పి.లో జనరల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న బి.రామచంద్రం,ఓ.సి-2 లో ఇ.పి.ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న షేక్ పాషా,ఫోర్ మెన్ (మెకానికల్) గా విధులు నిర్వహిస్తున్న బొల్లం శ్రీనివాస్,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా నుండి ఫిట్టర్ గా విధులు నిర్వహిస్తున్న డి.రామమూర్తి,సీనియర్ మైనింగ్ సర్దార్ గా విధులు నిర్వహిస్తున్న యం.వెంకట సాయి, ఎంపికయ్యారని,వీరిని స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు నిర్వహించనున్న ఏరియా స్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సన్మానించడం జరుగుతుందని తెలిపారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**వాస్తవం, దౌల్తాబాద్:**

దౌల్తాబాద్ మండల పరిధిలోని మాచినపల్లి మధిర గ్రామంలో శేరిల్ల గ్రామానికి చెందిన నరమైన ఎల్లవ్వ ఇటీవల మరణించగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల యూత్ మాజీ అధ్యక్షులు దుద్దెడ స్వామి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామంలో బాదిత కుటుంబాలకు తమ సహకారం అందిస్తానని, బాధిత కుటుంబాలను ఆదుకోవడమే తన లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాములు మల్లయ్య సత్తయ్య ముత్యాలు శంకరయ్య శ్రీను కొండల్ గౌడ్ మల్లేశం మధు భూషణం భాస్కర్ తో పాటు వార్డు సభ్యులు తదితరులు

# ప్రజాస్వామ్య పరిరక్షణనే ఓటు హక్కు




**మద్రి శంకర్ స్వామి**
**వాస్తవం రామగుండం రూరల్**
**జనవరి 25 పెద్దపల్లి జిల్లా**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామంలో బీ ఎల్ ఓ సూపర్వైజర్ మద్రి శంకర్ స్వామి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మద్రి శంకర్ స్వామి మాట్లాడుతూ ప్రజా స్వామ్యంలో భారత రాజ్యాంగం ప్రజలకిచ్చిన బలమైన ఆయుధం ఓటు హక్కు అని, ఓటు హక్కు ప్రాధాన్యత గురించి అయన ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ,ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించుకొని, ఓటు వేసి మంచి నాయకున్ని ఎన్నుకొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడమే ప్రతి ఒక్కరి లక్ష్యమని శంకర్ స్వామి తెలిపారు.ఈ కార్యక్రమంలో. బి ఎల్ ఓ లు కోమల. హేమలత. కవిత. వనజ. పద్మావతి. లక్ష్మి కేతా ఫీల్డ్ ఆఫీసర్ రాజయ్య.

# రక్షకులే భక్షకులు–రికార్డులే సాక్ష్యాలు!

**కాసులకు కక్కుర్తి-చట్టానికి తూట్లు**
**అమాయక గిరిజన రైతు భూమి మాయం**

**తుంగతుర్తి (వాస్తవం ప్రతినిధి):**

రెవెన్యూ వ్యవస్థలో అవినీతికి అంతులేకుండా పోతోంది. సామాన్యుడి ఆస్తికి రక్షణగా నిలవాల్సిన అధికారులే, అక్రమార్కుల ప్రలోభాలకు లొంగి అమాయక రైతుల పొట్టకొడుతున్నారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలంలో చోటుచేసుకున్న ఈ ఘటన, రెవెన్యూ అధికారుల పనితీరుపై మరోసారి అనుమానాలు రేకెత్తిస్తోంది.మండలంలోని సింగారం తండాకు చెందిన గిరిజన మహిళా రైతు గుగులోతు సునీత (భర్త పరమేష్ నాయక్)కు తన తండ్రి కేతావత్ సక్రు నుండి 2016లో సర్వే నంబర్ 297/ఇ/3 లో గల 0.28 గుంటల భూమి వారసత్వంగా సంక్రమించింది. రెవెన్యూ రికార్డుల్లో పట్టా కూడా ఆమె పేరుమీదే ఉంది. ఆమె ఆ భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే, 2017లో ఖమ్మం జిల్లాకు చెందిన సాయిని వెంకటేశ్వర్లు అనే వ్యక్తి పక్క భూమిని కొనుగోలు చేశారు. ఇక్కడే అధికారుల చేతివాటం మొదలైంది. సదరు వ్యక్తి స్థానిక రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై, అసలు పట్టాదారు



అయిన సునీతకు కనీస సమాచారం ఇవ్వకుండా, ఎటువంటి నోటీసులు జారీ చేయకుండానే ఆమె భూమిని తన పేరు మీదకు (అక్రమ పట్టా) మార్చుకున్నారని బాధితురాలు ఆరోపిస్తున్నారు. న్యాయం కోసం కార్యాలయాల చుట్టూ..తాను మోసపోయానని గ్రహించిన సునీత, న్యాయం కోసం సూర్యాపేట కలెక్టర్ కార్యాలయంలో జరిగిన 'ప్రజావాణి'లో ఫిర్యాదు చేశారు. శనివారం నాడు స్థానిక తహసీల్దార్ దయానందమును కలిసి, తన గోడు వెళ్ళబోసుకున్నారు. అధికారులు చేసిన తప్పిదాన్ని సరిదిద్ది, క్షేత్ర స్థాయి విచారణ జరిపి, తనకు న్యాయం చేయాలని ఆమె కుటుంబ సభ్యులతో కలిసి డిమాండ్ చేశారు.

# ప్రజా సంఘాల నాయకుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

**అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలి**
**అక్రమ అరెస్టులను ఆపాలి**

**వలిగొండ వాస్తవం న్యూస్:**

ఈ నెల 23 న మహబూబు నగర్ జిల్లా అచ్చంపేట పట్టణంలో నివసిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు,తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి కావలి యాదయ్య స్పందిస్తూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎడ్ల అంబయ్య ఇంటిపై దాడి చేసిన స్టేట్ ఇటలీజెన్స్ పోలీసులు రాత్రి 10 - 30 గం. ని. నుండి 1 - 00 గంట వరకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే చట్ట వ్యతిరేకంగా ఇంటిని సోద చేసి అర్ధరాత్రి అక్రమంగా అరెస్ట్ చేశారు.అదేవిదంగా పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జక్కా బాలయ్యను అమ్రాబాద్ మండలం. మన్ననూరు గ్రామంలో తన ఇంటినుండి,లింగాల మండలం రాయవరం గ్రామానికి చెందిన మాన్ శెట్టి యాదయ్య అనే మరో వ్యక్తిని అక్రమంగా అరెస్ట్ చేయడాని,మావోయిస్టుల సానిభూతుపరులు అనే జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్ ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలతో పాటు ఏడో గ్యారంటీగా భావ ప్రకటన స్వేచను కాపాడుతానని. ప్రజా పాలన అందిస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం గత బి.ఆర్.ఎస్ పాలన లాగానే అనిచివేత దొరనిని, ప్రశ్నించే గొంతులను బందించే కేంద్రలోని మనువాద బి.జె.పి ప్రభుత్వ విధానాలను అవాలంబిస్తూ ప్రజా వ్యతిరేక పాలన



కొనసాగిస్తున్నాడు.తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రధాన పాత్ర పోషించిన తెలంగాణ ప్రజా ఫ్రంట్ నేటికీ ప్రజల పక్షం నిలబడుతు అసెంబ్లీ వెలుపల ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నందుకే మా సంస్థతో పాటు భావాసరుప్యం కలిగిన సి.ఎల్. సి ఇతర సంఘాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అణిచివేసే విధానపరమైన దొరినిని అవలంబిస్తున్నాయి. ప్రభుత్వ అణిచివేత దొరినిని ప్రజా సంఘాల నాయకుల అక్రమ అరెస్ట్ లను

## మాజీ ఎమ్మెల్యేకు భద్రాచల ఆహ్వానం



అందజేసిన రామకోటి రామరాజు
భద్రాచల రామదాసు జయంతోత్సవాల ఆహ్వానం

**వాస్తవం, గజ్వేల్ ఆర్ సి :**
భద్రాచల రామదాసు జయంతోత్సవాల కార్యక్రమాల ప్రత్యేక శుభ ఆహ్వాన పత్రికను ఆదివారం నాడు మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి కి అందజేసిన భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత, శ్రీరామకోటి భక్తి సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ... భద్రాచల దేవస్థానంలో అత్యంత వైభవంగా జరిగే భక్త రామదాసు ఉత్సవాల శుభ ఆహ్వాన పత్రికలను ఆదివారం రామకోటి రామరాజు ద్వారా అందుకోవడం అదృష్టంగా ఉందన్నారు. లక్షల మందిని ఆధ్యాత్మకం వైపు నడిపిస్తున్న రామకోటి రామరాజు ఆధ్యాత్మిక కృషి అమోఘం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్దార్ ఖాన్, అశోక్ రెడ్డి, నంగునూరి సత్యనారాయణ, తలకొక్కుల ప్రేమ్ కుమార్, మున్నా, షాహెద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

### సర్పంచ్‌ల సన్మాన సభలో పాల్గొన్న
## న్యాయవాది నవీన్ పోగుల



**వాస్తవం జూబ్లీహిల్స్**
తెలంగాణ రాష్ట్రం సికింద్రాబాద్ తాడ్ బన్ లోని డైమండ్ పాయింట్ హోటల్ సమీపంలోని రాజా రాజేశ్వరి గార్డెన్స్ లో మున్నూరు కాపు సంఘం తెలంగాణ 2026 డైరీ ఆవిష్కరణ తో పాటు నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచ్ లకు తెలంగాణ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం రావు పటేల్ , డైరీ ఆవిష్కరణ కమిటీ చైర్మన్ మంగళారపు లక్ష్మణ్ పటేల్ పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో నిర్వాహకుల పిలుపుమేరకు ముఖ్యఅతిథిగా న్యాయవాది, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పోగుల నవీన్ కుమార్ పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పోగుల నవీన్ కుమార్ ను శాలువా తో ఘనంగా సన్మానించారు తెలంగాణ మున్నూరు కాపు సంఘం సభ్యులు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్నూరు కాపు సంఘం సభ్యులు అందరూ కలిసి శాలువాలతో సర్పంచ్ లను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా పోగుల నవీన్ కుమార్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు సన్మాన సభ ఏర్పాటు చేసే ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు తెలంగాణ మున్నూరు కాపు సంఘం సభ్యులను అభినందించారు. రాబోయే జిహెచ్ఎంసి కార్పొరేటర్ ఎన్నికలలో పోటీ చేయుచున్న మున్నూరు కాపు అభ్యర్థులకు తెలంగాణ మున్నూరు కాపు సంఘం తరఫున పూర్తి సహాయ సహకారాలు అందించాలని తెలంగాణ మున్నూరు కాపు సంఘం కమిటీ సభ్యులను కోరారు పోగుల నవీన్ కుమార్ .

## సేవే లక్ష్యంగా శ్రేష్ట ఫౌండేషన్ ముందడుగు

**వాస్తవం దౌల్తాబాద్:**
సేవే లక్ష్యంగా మానవత్వమే మార్గంగా శ్రేష్ట ఫౌండేషన్ ముందడుగు వేస్తుందని శ్రేష్ట ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, సీఈవో కంకణాల ఏఫ్రయిమ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామంలో సర్పంచ్ ప్రకాష్ ఆధ్వర్యంలో వృద్ధులకు శ్రేష్ట ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు, పంచలు, టవల్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాలకు సేవ చేయడమే ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రవంతి జ్ఞానరాజ్,వార్డు సభ్యులు,ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## క్రేడ్ రైట్ రికవరీ ఏజెంట్ల ఆగడాలు



**వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి**
ఇటీవల కాలంలో లోన్? రికవరీ ఏజెంట్ల వేధింపులు బాగా పెరిగిపోతున్నాయి.దీనితో చాలా మంది ఈ వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఒక్క లేడీస్ టైలర్ దగ్గర మహిళ అని చూడకుండా ఆమెపై కస్టమర్ల ముందు,దురుసుగా ప్రవర్తించిన,క్రేడ్ రైట్ ఫైనాన్స్ రికవరీ ఏజెంట్లు నా ఆరోగ్యం బాగో లేక లోన్ కట్టలేదు అని చెప్పిన నువ్వు సచ్చిన కూడా లోన్ కట్టవాల్సిందే అని షాప్ కి తాళం వేస్తాము అని మానసికంగా వేధించారు.ఈ సందర్భంగా మీడియాతో లేడీస్ టైలర్ ఆమె మాట్లాడుతూ నా లాంటి ఇలాంటి వాళ్ళు చాలా ఉన్నారు అని,లోన్ ఇచ్చేముందు మాకు ఎలాంటి రూల్స్ చెప్పకుండా 28000,తో పాటు ఒక్క నెల ఈఎంఐ కట్ చేశారని,కట్ చేసిన డబ్బుల గురించి అడగగా మాకు స్టేట్మెంట్ ఇవ్వమని కోరగా మేము స్టేట్మెంట్ ఇవ్వము అని ఏం చేసుకుంటావో చేసుకో అని,దురుసుగా మాట్లాడారు. మాకు రూపాయి వడ్డీ పడతది అని చెప్పి అడ్డగోలుగా వడ్డీ వేస్తూ,నా షాప్ దగ్గరికి వచ్చి నన్ను ఇష్టం ఉన్నట్టు బూతులు తిడుతూ నువ్వు లోన్ ఎందుకు తీసుకున్నావే అని,అందరి ముందు నా పరువు తీశారని ఆవేదన వ్యక్తం చేశారు.నాలాంటి అమాయకమైన మహిళను టార్గెట్ చేస్తూ,లోన్ కట్టని యెడల రికవరీ ఏజెంట్లు వచ్చి ఇష్టా రీతిగా మానసికంగా వేధిస్తున్నారు. ఇలాంటి రికవరీ ఏజెంట్ల పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని పోలీసులను బాధితులు కోరుతున్నారు.

### కార్పొరేట్ పాఠశాల పిల్లల ఫీజులు
## సొంత అకౌంట్లోకి మార్చుకున్న ప్రిన్సిపాల్

లబోదిబోమంటున్న తల్లిదండ్రులు
సంఘటనపై పోలీస్ ఎంక్వయిరీ నిర్వహిస్తున్నట్లు సమాచారం




**వాస్తవం:గోదావరిఖని టౌన్**
స్థానిక ఎన్టిపిసి లోని కార్పొరేటు పాఠశాల యాజమాన్యం నమ్మి ఒకరికి ప్రిన్సిపాల్ బాధ్యత అప్పజెప్పితే నలభై లక్షల రూపాయల వరకు తన సొంత అకౌంట్లోకి పిల్లల ఫీజులను జమ చేసుకొన్న సంఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది.ఈ విషయం తెలుసుకున్న యాజమాన్యం పిల్లల తల్లిదండ్రులతోటి మాట్లాడి పిల్లలకు ఏ విధమైన ఇబ్బంది కలగకుండా చూస్తానని,అలాగే ప్రిన్సిపాల్ కు సంబందించిన అకౌంట్ నుండి అమౌంట్ను నుండి తిరిగి స్కూలు యాజమాన్యానికి చెల్లించేలా చర్యలు తీసుకుంటా మని,అలాగే ప్రిన్సిపాల్ పై తగిన చర్యలు తీసుకుంటా మని, తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందవద్దని అన్నారు. ఈ విషయమై తల్లిదండ్రులు యాజమాన్యం పై ఒత్తిడి చేస్తు, తొందరగా ఈ సమస్య ని పరిష్కరించాలని లేని పక్షాన విద్యా శాఖ అధికారులకు,పోలీస్ శాఖను కూడా ఆశ్రయిస్తామని పేరెంట్స్ డిమాండ్ చేశారు .

## సిరిసిల్ల ఆర్ డిఓకు అవార్డు




**వాస్తవం: సిరిసిల్ల**
సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గానికి ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ గా సేవలు అందించిన ఆర్ డిఓ సిహెచ్ వెంకటేశ్వర్లు హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో ఆదివారం సీఈఓ సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని నుంచి బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు అందుకున్నారు. ఆర్ డిఓ వెంకటేశ్వర్లు అవార్ కు ఎంపికైనందుకు అధికారులు అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి




ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**వాస్తవం: వేములవాడ**
ప్రభుత్వ పాఠశాలను ఉపాధ్యాయులు మరింత బలోపేతం చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్ లనుఆది శ్రీనివాస్ చేతుల మీదుగా ఆదివారం ఆవిష్కరణ గావించారు.ఈ సందర్భము ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ ల్లమ్మ ల లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ..... బీసీ ఉపాధ్యాయులకు పదోన్నతులలో రిజర్వేషన్ కల్పించాలని, బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. 2010 కి ముందు నియామకమైన ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ రద్దు పరచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విక్కుర్తి లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యదర్శి బండారి మల్లేశం, జిల్లా అధ్యక్షులు పులి రామ్ గోపాల్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల సుధాకర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు తాటికొండ కృష్ణ హరి, వనపర్తి మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం



**వాస్తవం దౌల్తాబాద్:**
చిన్నప్పటినుండి తమతో చదువుకున్న స్నేహితుడు ఆకస్మిక మృతిచెందగా అప్పటి పదవ తరగతి పుర్వ విద్యార్థులు బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటుతున్నారు.సిద్ధిపేట జిల్లా రాయపోల్ మండలంలోని పెద్ద ఆరెపల్లి గ్రామానికి చెందిన చెందిన చిన్ననాటి మిత్రుడు రెడ్డమైన రాజు ఇటివలే గుండె పోటు తో మృతి చెందగా వారి కుటుంబానికి ఆర్థిక సహాయం గా (2009-2010) పదవ తరగతి స్నేహితులు అందరు కలిసి కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని చెప్పి వారికి రూ. 40 వేల రూపాయలు నగదు అందించి ఆ కుటుంబానికి అండగా ఉంటామని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు.

## ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలి




**వాస్తవం,దౌల్తాబాద్:**
ప్రతి పౌరుడు ఓటు హక్కు పై అవగాహన కలిగి ఉండాలని తహసిల్దార్ చంద్రశేఖర రావు అన్నారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి ఓటు హక్కు పై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అత్యంత శక్తివంతమైనదని, యువత తమ ఓటు హక్కును నిర్భయంగా, నిజాయితీగా వినియోగించుకోవాలన్నారు. అనంతరం మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. అలాగే బిఎల్ఓ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ స్వప్న, డిప్యూటీ తహసిల్దార్ జహీర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.